# మొండివాదన

"తొందరపనిమీద ఒంగోలుకు పోవలసి వచ్చింది. ఇవ్వాళ సాయంత్రం ఆరు గంటల బండికి నేను ప్రయాణం. రెండుమూడు ధోవతులూ, తువ్వాళ్లూ, చొక్కాలూ, ఏవో కావలసిన బట్టలు సూట్ కేస్‌లో పెట్టేసి నేను వచ్చేసరికి రెడీగా ఉంచాలె నేను స్కూలునుంచి వచ్చేరావడంతోనే భోజనంచేసి చప్పుని వెళ్లి పోవాలె. టైము అట్టే ఉండదు తెలిసిందా."

"తెలిసింది... తెలిసింది. ఇందులో ఏముంది తెలియటానికి !"

"నేను చెప్పినట్లు చేస్తావా ?"

"ఆ అట్లాగే"

అన్నది మా కాంతం. ఈ మాటలు చెప్పేసి నేను కోటు వేసికొని వెళ్ళి పోయినాను. సాయంత్రం కాళ్లు ఈడ్చుకొంటూ వచ్చే సరికి అయిదు అయింది. వచ్చేరావడంతోనే కాంతాన్ని పిలిచి ఏం' పెట్టెసద్దావా ?" అన్నాను నవ్వుతూ.

"ఎంతలోకి సద్దాలె ఏమిటి మీరు స్నానంచేసి భోజనంచేసే టప్పటికి నేనూ సద్దేస్తాను. ఏమంత మహాభాగ్యం ?" అన్నది.

"ప్రొద్దుననగా చెప్పానే ప్రొద్దుటినుంచి ఇంతవరకునూ తీరనేలేదా !"

"మీరు వెళ్లినదగ్గరనుంచీ నేనొక్క క్షణం అయినా కూర్చోలేదు. మిమ్మల్ని పంపించి, పిల్లల బట్టలన్నీ ఉతికి, నేను

త్వరగా తతినేసరికి ఫిరంగివేశాను. ఒక్క క్షణం కూర్చున్నానో లేదో పిల్లలు రెండోసారి తిన్నగొచ్చారు. వాళ్ళకు అన్నాలు పెట్టి తలలు దువ్వి పంపాను. ఇంతలో సుభాలక్ష్మమ్మగారువస్తే ఆవిడతో రెండునిముషాలు మాట్లాడినాను. ఆవిడ ఇట్లా వెళ్ళింది మీరు రానే వచ్చారు."

"ఇంతకూ నీవు పెట్టె సర్దలేదు?"

"అన్నీ సిద్ధంగానే ఉన్నాయి. సూట్ కేసులో వేయడమే"

"అదే నేను చేయమన్నా పనిని! నీవు చేయుండేది!"

"మీరు స్నానంచేయండీ! నేనెంతలోకి చేస్తానూ?"

"ప్రొద్దునగా చెప్పిన పని చెయ్యడానికి నీకు ఇతవరకు తీరిక కాలేదు. నీ మొండితనంచూస్తే వళ్ళు మండుతుంది. ఏమాత్రం పని అని ఇది. నీవు మాటవిననందుకు అనాలె గాని!"

"ఇందులో మాట వినక పోవడం ఏముందండీ?..."

ఇక చాలించని అన్నాను ఆవరస చూచి. ఇందులో మాట వినకపోవడం ఏమీలేదుట మాటవినక పోవడం కాక పోతే మరేమిటి ఇది? ఈ ఆడవాళ్ళకు ఈ మొండివాదనలో ఇంత తెలివి ఇచ్చినందుకు ఆయనను ఏంజేసినా పాపంలేదు. ఏదోబద్ధకించాను క్షమించండి అనరాదూ? క్షమించండి అని చస్తేనోటఅనదు ఆవిడ. అనాలని జ్ఞానమేలేదు. కాబట్టి వాదించి లాభంలేదని "సరే.ఇప్పుడైనా వేగిరం సర్దు"అని చెప్పి నేను భోజనానికి వెళ్ళి పోయినాను. మాఅమ్మనాకు వడ్డించింది. నేను భోజనం చేస్తూన్నంత సేపూ ఆవిడ ఇటూ అటూ తిరుగుతూ ఆపిల్లనూ,

ట్లూ పోట్లాడే మనిషికి మొగుడై ఉండేకంటే చస్తేనే మేలు అనిపించింది.

నేను ఇంత బాధపడ్డా ఆవిడ. చాలా శాంతంగా తొణక కుండా, . నిర్లక్ష్యంగా "ఆ పట్టింపే పట్టండి. అవతల నాకువ నుండి పోవాలె. మీకేం అల్లాగ మూడు రోజులైనా శలించి పోట్లాడుతునే ఉంటారు" అన్నది.

"అంటే నేనెప్పుడూ పోట్లాడేమనిషి నన్నమాట ?"

"నే నన్నానా ఏమిటి ? అన్నీ మీరే అనుకుంటారు."

"మరి ఏమిటి నీవన్నది. నీవన్నదానికి అర్థం ఏమిటి ?"

"ఏదో అన్నా లెండి. ఈ అర్థాలూ గిర్థాలూ నాకు తెలి యవు. నే నేం చదువుకొన్నదాన్ని గాదు."

మూడురోజులైనా నలించి పోట్లాడుతునే ఉంటాలని మళ్లీ మీరు పోట్లాడేమనిషని నేనన్నానా అంటుందీ-ఇదేమన్నా మని షా లేకపోతే గ్రీకుకథలలోని మెడూసా ఆ...

బండికి పోవలసినటైము అవుతున్నది. ఈవిడ మాటలు చూస్తే, మండిపోతున్నది. కోపం దిగమ్రింగి పారేయ్. ఆనా లుగు ధోవతులూ, ఆ చొక్కాలుమూడూ ఆరెండుతువాళ్లూ అందులో పడెయ్యి. ఆసిల్కు ఉత్తరీయంకూడాకావాలె వెయ్యి అన్నాను.

అది వద్దు లెండి.

ఏం ? నీఆజ్ఞ ఏమిటి ? నాకుకావాలె. అదికూడా అందులో పడెయ్యి. టైము అయింది. తొందరగా స్టేషనుకు పోవాలె.

"పడ్డీనస్తే ఉంది. తీసుకోనిపో, వెధవ ఆవకాయ బుట్ట మోసుకు పోవాల్సింటావు? ఎర్రని ద్రవం దానిలోనుంచికారుతూ ఉంటుంది కదా ?"

"మిమ్మల్ని మొయ్యమన్నానా ? మీరు మొయ్యాలనా స్టేషనుదాకా ఎట్లాగూ పడుతుంది కదా ? ఇక్కడ రైలులో పడేస్తే అక్కడ దింపటమే కదా ఇకమీరు మోసేదెక్కడ"

"స్టేషను దగ్గరనుంచీ ఇంటికి ఎవరు మోస్తారు."

"స్టేషను దగ్గరనుంచి ఆకాస్త దూరం చేత్తో పట్టుకుపోవచ్చు. పాపం దాని పిల్లలకు చద్ది అన్నంలోకైనా ఉంటుందని ఆశ పడ్డాను. పోనీ లెండి. ఆపేక్ష ఉంటేగదా, నా మీదనూ మా వాళ్ళమీదనూ, సరేపోండి ఏం చేస్తానూ ?"

"ఓసి' తెలివి తక్కువ మొద్దూ' బందరునుండి ఒంగోలుకు పోయే దోవలో గుంటూరు తగలదు. అదీ అసలు సంగతి! "

"ఆ ! తగలకేం లెండి. ఇష్టమైతే బాగానే తగులుతుంది.!!"

---